పనిచేయని నిఘా నేత్రాలు

- సీసీ కెమెరాల నిర్వహణ అస్తవ్యస్తం
- రూ.లక్షల ఖర్చు నిరుపయోగం

గూడూరు: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో చోరీల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ వాటి నిర్వహణపై నిర్లక్ష్యం వహించడంతో అవి మూలనపడ్డాయి. దీంతో బైక్, ఇతర చోరీలు జరిగినపుడు వాటిని చేదించడంలో పోలీసులకు సవాలుగా మారింది. మొదట్లో సీసీ కెమెరాల ఏర్పాటు జిల్లా, మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఆ తర్వాత గ్రామాల్లో ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. దీంతో ఆయా గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు విరాళాలు సేకరించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో కొంత రాత్రి వేళ జరిగే చోరీలు తగ్గిపోయాయి. కానీ ఆ తరువాత వాటి నిర్వహణపై నిర్లక్ష్యం ఏర్పడింది. ఎవరు వాటి నిర్వహణ చూడాలి, పాడైతే ఎవరు మరమ్మతులు చేయించాల నేది ప్రశ్నార్థకంగా మారింది. ఏర్పాటు చేసుకున్న ఆరునెలల తరువాత నుంచి వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాలతో సీసీ కెమెరాలు పాడై పనికి రాకుండాపోయాయి. గత బీఆర్ఎస్ పాలనలో జిల్లా వ్యాప్తంగా పోలీసుల సూచనతో ప్రజాప్రతినిధులు, ప్రజలు నేనంటే నేను సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామంటూ ముందుకు వచ్చి బిగించారు. కానీ వేలు ఖర్చు చేసిన దాతలు వాటిని ఎవరు నిర్వహించాలనేది మరిచిపోయారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు నిరుపయోగంగా నిలిచాయి.


కొమురం భీం సెంటర్‌లో నిరుపయోగంగా సీసీ కెమెరా


బస్టాండ్ సెంటర్‌లో పని చేయని సీసీ కెమెరా

గూడూరు మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి పక్కన ఓ భవనంపై అద్దెకు ఉంటున్న ఎండీ. యాకూపాష అనే వ్యక్తి కొత్త ద్విచక్ర వాహనం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో యాకూపాష వెంటనే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీ చూస్తే పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా పనిచేయడం లేదని తెలిసింది. ఇప్పటికైనా నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణతో దేశం సుభిక్షం

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మహబూబాబాద్ రూరల్: బ్రాహ్మణుల వేద పఠనం, మంత్రోచ్ఛరణతో దేశం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో బ్రాహ్మణ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు రాష్ట్రంలో అర్చకులకు అందాల్సిన దూపదీప, నైవేద్యాల జీతాలను కూడా చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సంఘం నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీబీఎస్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రంగావఝుల సుధాకరశాస్త్రి, రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయసారథి, ఏబీబీఎఫ్ కోశాధికారి కేశవరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వాణి, ప్రధాన కార్యదర్శి గాయత్రీ కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

కురవి: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రాజోలు గ్రామంలోని వరదరాజుల స్వామి ఆలయం ఎదుట నర్సింహులపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆమెడ అరుణశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల ప్రవేశ పరీక్షల వాల్‌పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, దడిగల శరత్, రజనీకాంత్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వెయిట్‌లిఫ్టింగ్‌లో క్రీడాకారుల ప్రతిభ

డోర్నకల్: సూర్యాపేట జిల్లా కోదాడలో శని, ఆదివారాల్లో జరిగిన పెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. డోర్నకల్ భారత్‌వీర్ వ్యాయామశాలకు చెందిన వి.భావన జూనియర్ 71కేజీల విభాగంలో సిల్వర్, సీనియర్ 71కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. మహబూబాబాద్‌కు చెందిన జె.రామ్‌చరణ్ సీనియర్స్, జూనియర్స్ 73 కేజీల విభాగాల్లో సిల్వర్ మెడల్ సాధించాడు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శ్రీ జగన్నాథ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఆదివారం గోదారంగనాథుల కల్యాణ మహోత్సవ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూకల రామచంద్రారెడ్డిజ్యోతి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు చక్రధరాచార్యులు పాల్గొన్నారు.

నడక ఆరోగ్యానికి మంచిది

మహబూబాబాద్ అర్బన్: నడక ఆరోగ్యానికి మంచిదని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నడక పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ దేవిరెడ్డి, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లయ్య, శంబయ్య, రవీందర్‌గుప్తా, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, గోవర్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం



గార్ల: అన్నిదానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని గార్ల-బయ్యారం సీఐ బి.రవికుమార్ అన్నారు. ఆదివారం గార్లలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై రియాజ్‌పాషా, సీహెచ్‌సీ డాక్టర్ హనుమంతరావు, సీపీఎం నాయకుడు శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌లాల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల సందడి



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో భక్తులతో కోలాహలంగా మారింది. ప్రభుత్వం పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో ఆదివారం ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు

నెహ్రూసెంటర్: పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్తుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర్‌రావు, మామిడాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, గౌని ఐలయ్య అన్నారు. ఏఐకేఎంఎస్ రెండు సంస్థల విలీన కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంజయ్య భవన్‌లో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసేంత వరకు పోరాటాలు సాగిస్తామన్నారు. రైతులకు మద్దతు ధర చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, జడ సత్యనారాయణ, లాల్‌కుమార్, నందగిరి వెంకటేశ్వర్లు, గుగులోత్ సక్రు, గుజ్జు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సభను విజయవంతం చేయాలి

గూడూరు: ఎస్సీ వర్గీకరణకోసం మంద కృష్ణమాదిగ తీసుకున్న వెయ్యి గొంతులు..లక్ష డప్పులతో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలెపాక ప్రవీణ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొల్లాపురంలో ఆదివారం సంఘం కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. హైదరాబాద్ సభను విజయవంతం చేసేందుకు ఈనెల 17న మహబూబాబాద్‌లో ముందస్తు సన్నాహక సమావేశం జరుగుతుందని, సమావేశానికి మంద కృష్ణమాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పాషం సాంబయ్య, హెచ్ లచ్చయ్య, పోలెపాక అమరేందర్, యాకయ్య, మల్లయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పని చేస్తాం

డోర్నకల్: డోర్నకల్ మండలంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామని బీజేపీ మండల అధ్యక్షుడు బానోత్ గణేష్‌నాయక్ తెలిపాడు. డోర్నకల్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రెండోసారి తనకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపాడు.

పార్టీ బలోపేతానికి కృషి

చిన్నగూడూరు: పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని బీజేపీ మండల అధ్యక్షుడు గణగాని వేణు అన్నారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.
దంతాలపల్లి: మండలంలో ఆగపేట్ గ్రామానికి చెందిన గుండగాని భరత్ బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

గార్ల: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం గార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, టీపీసీసీ సభ్యుడు రావూరి వెంకట్రామయ్య, వెంకట్‌రెడ్డి, వెంకట్‌లాల్, హతీరాం, శంషాద్‌బేగం, పృథ్వీరాజ్ నాయక్ పాల్గొన్నారు.
మహబూబాబాద్ రూరల్: ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని సిగ్నల్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బండి వెంకన్న, బట్టు దేవ్ సింగ్, రాము, నాయకులు శ్రీను, సురేష్, పరశురాములు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు


మరిపెడ: ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు, నాయకులు


గార్ల: పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై

నెహ్రూసెంటర్: సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, సాంబలక్ష్మి, కుమార్, నవీన్, రవి, శ్రావణ్, రాజకుమారీ, దాతలు పద్మం ప్రవీణ్, చిదిరాల జ్ఞానేశ్వర్, ఆకుల రంజిత్, మేక వెంకటేష్ పాల్గొన్నారు.
గార్ల: మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు అలువాల సత్యవతి, నాగమణి, సుజాత పాల్గొన్నారు.
డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కౌన్సిలర్ కాలా మోనికాజైన్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బహుమతులు ప్రదానం చేశారు.
మరిపెడ: మరిపెడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో సంక్రాంతి సంబురాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాకేష్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, నూకల అభినవ్‌రెడ్డి, అఫ్జల్, అంబరీష పాల్గొన్నారు.
నెల్లికుదురు: కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ నెల్లికుదురు వారి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు, తాడు గుంజుడు, క్రికెట్ పోటీలను నిర్వహించారు.

ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి

నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీల జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని, బహుజన రాజ్యస్థాపన కోసం బీసీలందరూ ఐక్యమై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గండి వీరేందర్ గౌడ్, కొడుపుకంటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల విష్ణు, గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్నగౌడ్, బిక్కి వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల వెంకన్న, గునిగంటి కమలాకర్, ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రమణబోయిన వీరన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం జాతీయ యువజన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడని, భారతదేశ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని కొనియాడారు.
- సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ అర్బన్: వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్ రావు


మహబూబాబాద్ రూరల్: పూలమాల వేస్తున్న శంతన్ రామరాజు


కేసముద్రం: నివాళులర్పిస్తున్న నాయకులు


దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న ఎస్సై రాజు


తొర్రూరులో..

సంక్షిప్త సమాచారం

రూ.10వేల ఆర్థికసాయం



దంతాలపల్లి: మండలంలోని పంతులు తండాలో బానోత్ హేమ్లా తండ్రి హచ్చనాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివాం హేమ్లా చిన్ననాటి మిత్రులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సేను రాజేష్, ఉపేందర్, షాహజాన్ పాషా, యాకయ్య, చందర్, మల్లేష్, శంకర్, శ్రీనువాస్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్‌కు ఎంపికైన యువకులకు సన్మానం

నర్సింహులపేట: మండల కేంద్రానికి చెందిన సుంకరీ మురళీకృష్ణ, దాసరి సంపత్‌లకు సీఐఎస్ఎఫ్ నియామకాల్లో ఇద్దరు కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల రమేశ్ సన్మానించారు.

విద్యుత్ వాహనంతో పర్యావరణానికి మేలు

మరిపెడ: విద్యుత్ వాహన కొనుగోలు ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో స్టార్ ఏజెన్సీ నిర్వాహకులు షేక్ రహీముద్దీర్ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వాహనాల షోరూంను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

కదంబ ప్రసాద వేడుకలు

డోర్నకల్: స్థానిక వేంకటేశ్వరాలయంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కదంబ ప్రసాద వేడుకలను నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన కదంబ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: ఈనెల 18వ తేదీన కొత్తగూడెంలో జరగనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) విలీన సభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివ్వారపు శ్రీధర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సంఘం విలీనసభ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరభద్రం, లింగ్యానాయక్, రాజమల్లు, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు



కేసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీల్లో రెండో రోజు ఆదివారం జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తండ్రి వేం చెన్నకృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తంరెడ్డిల జ్ఞాపకార్థకంగా వేం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పలు జట్లు హాజరయ్యాయి. క్రీడాకారులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరిచయం చేసుకున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని అమ్మాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను శాట్ అధ్యక్షుడు, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకుడు తీగల కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు చంద్రశేఖర్, రవి, కుమార్, వెంకటేష్, రాంబాబు, అజయ్, నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

నోటు బుక్కుల పంపిణీ

నర్సింహులపేట: ప్రియాంకగాంధీ జన్మదినం సందర్భంగా మండలంలోని పలు తండాల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పోన్నం శ్రీకాంత్, రేఖ అనిల్, కడుదుల రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

కురవి: సీరోలు మండలం చింతపల్లి శివారు కుమ్మరిబోడు తండాలో అనారోగ్యంతో బానోత్ పంత్యా ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ తండాకు చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కురవి శివారు రేకుల తండాలో గుగులోత్ స్వామినాయక్ ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


బయ్యారం: గురువులతో 2004-05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు


కేసముద్రం: కల్వల జెడ్పీ హైస్కూల్‌లో 2009-10 బ్యాచ్ విద్యార్థులు


నెల్లికుదురు: ఆలేరులో 2004-05 బ్యాచ్ విద్యార్థులు


పెద్దవంగర: 2004-05 బ్యాచ్ విద్యార్థులు


నెల్లికుదురు: మునిగలవీడులో 2000-01 బ్యాచ్ విద్యార్థులు

ఆయా మండలాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. స్నేహితులంతా ఒక చోట చేరి సందడి చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.
- బయ్యారం/పెద్దవంగర/కేసముద్రం/నెల్లికుదురు

రాజకీయ కుట్రతోనే ఆరోపణలు



డోర్నకల్: ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్‌పై రాజకీయ కుట్రతోనే ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. డోర్నకల్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేటలో రాంచంద్రునాయక్‌పై చేస్తున్న భూ ఆరోపణలు అవాస్తవం అన్నారు. ఆరోపణలు చేస్తున్న వ్యక్తి పెద్ద భూకబ్జాదారుడని, దీనిపై కోర్టును ఆశ్రయిస్తున్నామని తెలిపారు. ఈసమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, శ్రీనివాస్, హనుమంతరావు, ఖాదర్‌బాబా, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646